పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

- మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రమీల

ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రమీల

కోదాడ, సెప్టెంబర్ 30: పరిసరాలను పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా జీవిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ కార్యాలయం నుంచి రాజీవ్ చౌరస్తా వరకు సిబ్బంది, కళాశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కోదాడను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడం అందరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర్‌రావు, కమిషనర్ రమాదేవి, యాదగిరి, వీరయ్య పాల్గొన్నారు.

బతుకమ్మ ఘనంగా జరుపుతాం

కోదాడ రూరల్ : బతుకమ్మ పండుగ సంబురాలను ఘనంగా జరుపుతామని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. పట్టణ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏటా బతుకమ్మ నిర్వహించే స్థలాన్ని సోమవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. ఆమె వెంట వీరి వెంట వైస్ చైర్‌పర్సన్ కందుల కోటేశ్వర్‌రావు, కమిషనర్ రమాదేవి, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ప్రకృతి పండుగ బతుకమ్మ : ప్రిన్సిపాల్ శ్రీనివాస్

అర్వపల్లి : కోటిపల్లి ఎంపీపీఎస్‌లో బతుకమ్మలతో చిన్నారులు

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 30 : ప్రకృతితో మమేకమయ్యే పండుగ బతుకమ్మ అని పట్టణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్ అన్నారు. కళాశాలలో సోమవారం బతుకమ్మ సంబరాలను నిర్వహించి మాట్లాడారు. అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్థినులు రంగు రంగుల పూలతో బతుకమ్మలు పేర్చి ఆడి పాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు నగేశ్, బాలరాజు, నాగార్జున, లక్ష్మీ నారాయణ, వెంకటేశ్వర్లు, నిఖిల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సూర్యాపేట అర్బన్ : తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని మహర్షి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేశ్ అన్నారు. కళాశాలలో సోమవారం బతుకమ్మ సంబురాలు నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల పరిధిలోని కోమటిపల్లి ఎంపీపీఎస్‌లో బతుకమ్మ సంబురాలను జరిపారు. హెచ్‌ఎం సైదులు, సృజన, అంగన్‌వాడీ టీచర్ శివరంజిని, యశోద, పద్మ పాల్గొన్నారు.

పౌర హక్కులను పొందాలి : మున్సిపల్ కమిషనర్

మాలిపురంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు

తిరుమలగిరి : చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు హక్కులను పొందాలని మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు అన్నారు. మున్సిపాలిటి పరిధిలోని మాలీపురం గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీటీ జాన్ మహ్మద్, అంగన్‌వాడీలు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం : మండల పరిధిలోని శోభనాద్రిగూడెం గ్రామంలో సివిల్ రైట్స్ డే పై ఎస్‌ఐ సైదిరెడ్డి అవగాహన సమావేశం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కులం పేరుతో దూషిస్తే చట్ట ప్రకారం కఠిన శిక్షలుంటాయన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఎస్‌ఐ ముత్తయ్య అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కమిషనర్ యాకూబ్ పాష, కౌన్సిలర్ శంభయ్య పాల్గొన్నారు.

పాలకవీడు : మండలంలోని కోమటికుంట గ్రామంలో సివిల్ రైట్స్ డే సందర్భంగా ఎస్‌ఐ లక్ష్మీనారాయణ అవగాహన కల్పించారు. ఏఆర్‌ఐ షేక్‌సైదా, కార్యదర్శి నాగలక్ష్మి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : ఆర్‌ఐ

నూతనకల్ : చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని ఆర్‌ఐ ప్రసాద్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఉన్నారు.

డీఎస్సీలో శ్రీనివాస్‌కు జిల్లా స్థాయి 6వ ర్యాంక్

వంగరి శ్రీనివాస్

తిరుమలగిరి, సెప్టెంబర్ 30 : డీఎస్సీ ఫలితాల్లో మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం గ్రామానికి చెందిన వంగరి శ్రీనివాస్ జిల్లా స్థాయిలో ఎస్‌జీటీ పోస్టులో 6వ ర్యాంకు సాధించాడు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష కోసం కోచింగ్ తీసుకొని పట్టుదల, కృషితో టీచర్ పోస్టు దక్కించుకోవటంపై పలువురు ఆయన్ను అభినందించారు.

శంభులింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు

మేళ్లచెర్వు, సెప్టెంబర్ 30 : మండల కేంద్రంలోని స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృత అభిషేకాలు, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, అమ్మవారికి కంకుమ పూజల అనంతరం అర్చకులు కొంకపాక శివవిష్ణువర్ధన్ శర్మ, ధనుంజయశర్మ పూలతో అలంకరించారు. మండల పరిధిలోని కందిబండ గ్రామానికి చెందిన గడ్డం శ్రీనివాస్‌రెడ్డి ఆర్థిక సహకారంతో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండా రెడ్డి, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో నడిగూడెం విద్యార్థికి ప్రథమ స్థానం

విద్యార్థి వంశీకి అవార్డు అందిస్తున్న ప్రిన్సిపాల్ విజయానాయక్

నడిగూడెం, సెప్టెంబర్ 30 : ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఫస్టియర్ విద్యార్థి వంశీ ప్రథమ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ విజయానాయక్ తెలిపారు. సందర్భంగా వంశీని సోమవారం ఆయన, అధ్యాపకులు అభినందించారు.

ప్రతి ఉపాధ్యాయుడు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి : శ్రీనివాస్‌రెడ్డి

ఓటు నమోదు పాత్రాలు అందిస్తున్న తీకుళ్ల శ్రీనివాస్‌రెడ్డి

చివ్వెంల, సెప్టెంబర్ 30 : ప్రతి ఉపాధ్యాయుడు ఎమ్మెల్సీకి ఓటు హక్కు నమోదు చేసుకోవాలని టీపీయూఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు తీకుళ్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో సోమవారం ఉపాధ్యాయులకు ఓటు నమోదు పత్రాలను అందించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ కళారాణి, యామ రమేశ్, కృష్ణ, మురళీధర్‌రెడ్డి, పాండు రంగాచారి, భగవాన్ రెడ్డి, వీరయ్య, నాగిరెడ్డి, హరీశ్ పాల్గొన్నారు.

13 మైనింగ్ లారీలు సీజ్


పట్టుబడిన లారీలు

కోదాడ రూరల్, సెప్టెంబర్ 30 : మండల పరిధిలోని చిమిర్యాల గ్రామ శివారులో అనుమతులు లేకుండా గ్రానైట్‌ను తరలిస్తున్న 13 లారీలను జిల్లా మైనింగ్ అధికారులు పట్టుకొని సీజ్ చేశారు. పట్టణ పరిధిలోని గుడిబండ రోడ్డులో గల మైహోం ఎస్టేట్‌కు లారీలను తరిలించినట్లు ఎంవీఐ జిలాని తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి జిల్లా మైనింగ్ అధికారులు సమాచారం అందిస్తారని తెలిపారు.

7 మండలాల్లో 2,07,099 మంది ఓటర్లు

- హుజూర్‌నగర్ నియోజకవర్గ ఓటరు తుది జాబితా సిద్ధం
- పురుషులు 1,00,811, మహిళలు 1,06,279 మంది

నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయం

నేరేడుచర్ల, సెప్టెంబర్ 30 : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో ఓటర్ల తుది జాబితాను అధికారులు సిద్ధం చేశారు. నియోజకవర్గంలోని నేరేడుచర్ల, హుజూర్‌నగర్ మున్సిపాలిటీల ఓటర్ల మినహా మిగిలిన 7 మండలాలకు సంబంధించిన ఓటర్ తుది జాబితాను అధికారులు వార్డుల వారిగా సిద్ధం చేసి విడుదల చేశారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు, హుజూర్‌నగర్, మఠంపల్లి, మేళ్లచెర్వు, చింతలపాలెం మండలాల్లో మొత్తం 2,07,099 మంది ఓటర్లున్నారు. వీరిలో పురుషులు 1,00,811, మహిళలు 1,06,279, ఇతరులు 9 మంది ఉన్నారు. అత్యధికంగా గరిడేపల్లి మండలంలో 45,947 మంది ఓటర్లుండగా, అత్యల్పంగా హుజూర్‌నగర్ మండలంలో 20,610 ఓటర్లున్నారు. పురుషులకన్నా 5468 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. అనంతరం అభ్యర్థులకు కేటాయించే గుర్తుల అన్వేషణ కోసం ప్రక్రియ ప్రారంభించనున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా న్యాయస్థానం బీసీ గణన చేపట్టాలని ఆదేశించిన నేపథ్యంలో మొదటగా బీసీ గణన ప్రారంభిస్తారా, స్థానిక ఎన్నికలను నిర్వహిస్తారా? అనేది తెలియాల్సి ఉంది.

నియోజకవర్గంలోని మండలాల వారీగా ఓటర్ల వివరాలు

మండలాలు	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం ఓటర్లు
నేరేడుచర్ల	10,584	11,213	0	21,797
పాలకవీడు	10,149	10,873	0	21,022
గరిడేపల్లి	22,247	23,693	7	45,947
మఠంపల్లి	18,160	19,091	1	37,252
మేళ్లచెరువు	16,606	17, 384	1	33,991
హుజూర్‌నగర్	10,099	10,511	0	20,610
చింతలపాలెం	12,966	13,514	0	26,480
మొత్తం	1,00,811	1,06,279	9	2,07,099

వయోవృద్ధుల దినోత్సవం

మేళ్లచెర్వు : వృద్ధులకు పాదాభివందనం చేస్తున్న చిన్నారులు

మేళ్లచెర్వు, సెప్టెంబర్ 30 : అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని మండల కేంద్రంలోని అంగన్వాడీ–4 కేంద్రంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు వారితో ఉన్న బంధాన్ని తెలిపే విధంగా పాదాభివందనం చేయించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ప్రియాంక, ఆయా లక్ష్మి పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండలంలోని సోమారం అంగన్‌వాడీ కేంద్రంలో వృద్ధులు చిన్నారులకు ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో టీచర్లు ఐశ్వర్య, కుమారి, సంధ్య, ఆయాలు సంతోష, రత్నం, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తదితరులున్నారు.

చిలుకూరు : మండల కేంద్రంలో నిర్వహించిన వయోవృద్ధుల దినోత్సవంలో సూపర్‌వైజర్ సునీత, టీచర్లు సిరికొండ కవిత, కస్తూరి జయలక్ష్మి, మాచర్ల సరస్వతి, కొండా లక్ష్మి, అలసకాని నిర్మల, జ్యోతి, చిన్నారులు, వృద్ధులు పాల్గొన్నారు.

నాగారం : మండల పరిధిలోని నాగారం బంగ్లా అంగన్‌వాడీ కేంద్రంలో వృద్ధులను సన్మానించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ప్రమీల, టీచర్లు సుమిత్ర, హరిత, సరస్వతి, లక్ష్మి, మంజుల పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో తల్లిదండ్రుల సమావేశం

మద్దిరాల : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం–2, 4 ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో టీచర్లు కాటి అంజలి, అచ్చమ్మ, హెల్పర్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

మఠంపల్లి, సెప్టెంబర్ 30 : మండలంలోని రఘుపాథపాలెం జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో జిల్లాస్థాయికి ఎంపికైనట్లు సోమవారం హెచ్‌ఎం బుడిగ పిచ్చయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్.సహస్ర, ఎస్‌కే రిజ్వానా, బి.నందిని కబడ్డీకి ఎంపిక కాగా.. కే.కావ్య ఖోఖోకు, ఎస్‌కే అబూబకర్, ఎస్‌కే.ఇమ్రాన్, ఎస్‌కే అశ్రఫ్ అలీ, ఎస్‌కే.ఆసీఫ్ వాలీబాల్‌కు ఎంపికైనట్లు పేర్కొన్నారు. దీంతో విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

కేసు నమోదైనా ఆగని తవ్వకాలు

గుండ్లపల్లిలో మైనింగ్ జరుగుతున్న ప్రాంతం

మఠంపల్లి, సెప్టెంబర్ 30 : మండలంలోని గుండ్లపల్లి సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న మైనింగ్ తవ్వకాలపై కేసు నమోదైనా తవ్వకాలు ఆగడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. మూడ్రోజుల క్రితం గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ చేస్తున్నారని ఫిర్యాదు రావడంతో పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందని అయినా కూడి తిరిగి రెండ్రోజుల నుంచి ఉదయం బ్లాస్టింగ్ చేస్తున్నారని పేర్కొన్నారు. పెద్ద శబ్దాలు వస్తుండడంతో చిన్నారులు, వృద్ధులు భయపడుతున్నారని, ఇండ్లలో సామగ్రి కూడా ధ్వంసమవుతుందని తెలిపారు. బ్లాస్టింగ్ ఆపకపోతే పోరాటానికి దిగుతామని హెచ్చరిస్తున్నారు.

విద్యా కమిషన్ రిపోర్టును ప్రకటించాలి : టీఎస్ యూటీఎఫ్

మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాములు

సూర్యాపేట అర్బన్, సెప్టెంబర్ 30 : విద్యా కమిషన్ రిపోర్టును ప్రకటించి, వ్యవస్థను మెరుగుపర్చాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్.రాములు అన్నారు. జిల్లా కేంద్రంలోని జె ఫంక్షన్‌హాల్‌లో జరిగిన టీఎస్‌యూటీఎఫ్ జిల్లా 5వ మహాసభల్లో ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం 2024–26 సంవత్సరానికి జిల్లా టీఎస్‌యూటీఎఫ్ కమిటీని రాష్ట్ర ఎన్నికల అధికారి ఎం.రాజశేఖర్‌రెడ్డి, పరిశీలకుడు జి.నాగమణి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్.సోమయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస్‌రెడ్డి, కె.అరుణ భారతి, కోశాధికారిగా జి.వెంకటయ్య, కార్యదర్శులుగా ఆర్.దామోదర్, ఎన్.నాగేశ్వర్‌రావు, వి.రమేశ్, జె.కమల, ఎస్.సోమయ్య, బి.ఆడం, డి.లాలు, సీహెచ్.రమేశ్, కె.పాండురంగాచారి, కె.బాల సైదరెడ్డి, కె.జ్యోతి, ఎం.రవీందర్‌తో పాటు ఆడిట్ కమిటీని ఎన్నుకున్నారు.

ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు అఖిలేశ్ ఎంపిక

అఖిలేశ్ యాదవ్

తుంగతుర్తి, సెప్టెంబర్ 30 : మండల కేంద్రానికి చెందిన వీరబోయిన మధు కుమారుడు అఖిలేశ్ యాదవ్ సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్‌జీఎం క్రికెట్ అకాడమీలో జరుగుతున్న పోటీల్లో అండర్–14 విభాగంలో ఓపెనర్‌గా సత్తా చాటి ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అక్టోబర్ 3న ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు జరుగనున్నాయి. కుటుంబ సభ్యులు, మండల వాసులు అఖిలేశ్‌ను అభినందించారు.

కరాటేలో నారాయణపురం వాసికి గోల్డ్ మెడల్

గోల్డ్‌మెడల్, ప్రశంసా పత్రం అందుకుంటున్న రశీద్

చిలుకూరు, సెప్టెంబర్ 30 : మిర్యాలగూడలో సుమన్ చోటా ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 22వ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో చిలుకూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన షేక్ మీరా కుమారుడు షేక్ రశీద్ ఆల్ కలర్స్ బెల్ట్ విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించినట్లుగా వారు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా రశీద్‌ను కరాటే మాస్టర్ సైదులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు దుర్మరణం

చిలుకూరు, సెప్టెంబర్30 : బైక్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొని ముగ్గురు యువకులు దుర్మరణం చెందిన ఘటన సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం సీతారాంపురం గ్రామ శివారులో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన వల్లపుదాసు వంశీ(22), మాడ్గులపల్లి మండల కేంద్రానికి చెందిన శ్రీకాంత్(21)తో పాటు గుర్తు తెలియని మరో యువకుడితో కలిసి బైక్‌పై కోదాడ నుంచి హుజూర్‌నగర్ వైపునకు బయల్దేరారు. చిలుకూరు మండలం సీతారాంపురం శివారులో మిట్స్ కళాశాల వద్ద ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టింది. దాంతో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనా స్థలాన్ని కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి పరిశీలించి వివరాలు సేకరించారు. పోలీసులు మృతదేహాలను కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రాంబాబు తెలిపారు.

కష్టపడి పని చేస్తేనే గుర్తింపు : ఎంఈఓ

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 30 : కష్టపడి పనిచేసినప్పుడే ఉద్యోగికి నిజమైన గుర్తింపు లభిస్తుందని ఎంఈఓ సైదానాయక్ అన్నారు. బాలికల పాఠశాల హెచ్‌ఎం అబ్దుల్ లతీఫ్ ఉద్యోగ విరమణ కార్యక్రమం సోమవారం నిర్వహింజగా ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం లతీఫ్‌ను సన్మానించారు. మఠంపల్లి ఎంఈఓ ఛత్రూనాయక్, రిటైర్డ్ హెచ్‌ఎం అప్పయ్య, దేవదానం పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అప్పగింత

నేరేడుచర్ల, సెప్టెంబర్ 30 : సెల్‌ఫోన్ పోగొట్టుకున్న కేసుల్లో పోలీసులు వాటిని దొరకబట్టి సోమవారం బాధితులు పోతురాజు నాగమణి, గొర్రె గంగయ్య, వీరభద్రయ్య, బొంతు పద్మ, చంద్రారెడ్డికి అందించారు. ట్రాకింగ్ ద్వారా ట్రేస్‌అవుట్ చేసి వారికి అప్పగించినట్లు ఎస్‌ఐ రవీందర్ నాయక్ పేర్కొన్నారు.

'పైప్‌లైన్ సర్వేను నిలిపివేయాలి'

మేళ్లచెర్వు, సెప్టెంబర్ 30 : మండలంలోని పాత వెల్లటూరు నుంచి ముక్త్యాల మేజర్‌కు కృష్ణానది నుంచి వేస్తున్న పైప్‌లైన్ సర్వేను నిలిపివేయాలని మండల కేంద్రానికి చెందిన పలువురు రైతులు సోమవారం ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్య శాఖల అధికారులు లేకుండా సోమవారం ప్రైవేట్ వ్యక్తులతో సర్వేను ప్రారంభించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, అనుమతి లేకుండా చేపట్టిన సర్వేను నిలుపుదల చేయాలని రైతులు బ్రహ్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సత్యానారాయణ ప్రభుత్వాన్ని కోరారు.

అర్హులందరికీ రుణమాఫీ చేయాలి : సీపీఎం

పాలకవీడు, సెప్టెంబర్ 30 : అర్హులందరికీ రుణమాఫీ వర్తింప జేయాలని సీపీఎం మండల కార్యదర్శి అనంత ప్రకాశ్ అన్నారు. మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో సోమవారం నిర్వహించిన పార్టీ గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడగా.. సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

ఐదు ఇసుక ట్రాక్టర్లు సీజ్

కోదాడ రూరల్, సెప్టెంబర్ 30 : మండల పరిధిలోని మంగళితండా సమీపంలో గల పాలేరు వాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను రూరల్ పోలీసులు సోమవారం పట్టుకొని సీజ్ చేశారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ అనిల్‌రెడ్డి హెచ్చరించారు. యాజమానులు, డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

చాంద్ బీ మృతి బాధాకరం : సీపీఎం

మద్దిరాల, సెప్టెంబర్ 30 : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు షేక్ చాంద్ బీ మరణం బాధాకరమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి అన్నారు. మండలంలోని గోరెంట్ల గ్రామంలో చాంద్ బీ భౌతిక కాయంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు.

ఓఆర్ఆర్ పరిధిలో మాత్రమే హైడ్రా

- సూర్యాపేటలో కూల్చివేతలుండవు
- రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న పటేల్ రమేశ్‌రెడ్డి

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 30 : సూర్యాపేట జిల్లా కేంద్రంలో హైడ్రా లేదని, అది హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధిలో మాత్రమేనని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్‌లో భవిష్యత్‌లో వరదలు వస్తే కాలనీలు మునిగిపోకుండా ఉండేందుకు హైడ్రా చెరువుల పరిరక్షణ చర్యలు చేపట్టిందన్నారు. సూర్యాపేటలోని సద్దుల, పుల్లారెడ్డి చెరువు కట్టల నిర్మాణం జరిగిందని, కట్టల బయటి నిర్మాణాలు కూల్చడం జరుగదని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో వెయ్యి పడకల ఆస్పత్రి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. సద్దుల చెరువు సుందరీకరణకు, పార్కుల నిర్మాణానికి రూ.10 కోట్లు, ఉండ్రుగొండ గిరిదుర్గం అభివృద్ధికి రూ.3కోట్లు, పిల్లలమర్రి శివాలయాల అభివృద్ధికి రూ.2.50 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. సమావేశంలో డాక్టర్ రామ్మూర్తి యాదవ్, కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, షఫి ఉల్లా, నామ అరుణ, ముదిరెడ్డి రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్ ఉన్నారు.

వసతి గృహానికి సొంత భవనం నిర్మిస్తాం : ఎమ్మెల్యే సామేల్

అర్వపల్లి : స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సామేల్

అర్వపల్లి, సెప్టెంబర్ 30 : ఎస్సీ గురుకుల బాలికల వసతి గృహానికి సొంత భవన నిర్మిస్తామని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామంలో సోమవారం ఆయన వసతి గృహానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుతం ఈ పాఠశాల సూర్యాపేట మండలం బాలెంలలోని అద్దె భవనంలో తాత్కాలికంగా కొనసాగుతుందన్నారు. అలాగే మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. నాయకులు రాజేందర్‌రెడ్డి, మోరపాక సత్యం, మధుకర్‌రెడ్డి, లింగస్వామి, యాదయ్య, శ్రీనివాస్, మహారాజు ఉన్నారు.

నాణ్యమైన విత్తనాలు అందించాలి : ఎమ్మెల్యే సామేల్

నాగారం : ఫర్టిలైజర్ దుకాణాదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల కేంద్రంలో ఆగ్రోఫెడ్ కంపెని లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. తాసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ దార శ్రీనివాస్, ఏఓ కృష్ణకాంత్, ఏపీఎం శోభారాణి, రైతులు పాల్గొన్నారు.

ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత భావి తరాలదే : శ్రీనివాస్

రెవల్యూషన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం శ్రీనివాస్

చింతలపాలెం, సెప్టెంబర్ 30 : ప్రకృతిని కాపాడాల్సిన భాధ్యత భావితరాలదే అని పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రలంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో సోమవారం కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా స్కూల్ ఎర్త్ క్లబ్– యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాంలో భాగంగా 6 నుంచి 9వ తరగతి పిల్లలు క్లాస్‌కు ఇద్దరు చొప్పున ఎంపిక చేసి పాఠశాల కమిటీలు వేసినట్లు తెలిపారు. అనంతరం పాఠశాలలో ఎక్కువ వయసున్న చెట్టును మదర్ ట్రీగా ప్రకటించి, దానికి పూజలు చేశారు. కార్యక్రమంలో సీజీఆర్ మెంటార్, పీఈటీ ఉస్మాన్, ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, శ్రీను, ఫాతిమ, నాగయ్య, జ్యోతి, కుమారి, సీజీఆర్ జిల్లా ఇన్‌చార్జి శంకరయ్య, సీఆర్పీ నగేశ్ విద్యార్థులు పాల్గొన్నారు.

వీధుల పరిశుభ్రత

6వ వార్డులో వీధులు ఊడుస్తున్న మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్

నేరేడుచర్ల, సెప్టెంబర్ 30 : మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా సోమవారం మాస్ స్కేల్ క్లీనినెస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి 6, 10 వార్డుల్లో రోడ్లు శుభ్రం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్‌పర్సన్ అలక సరిత, కమిషనర్ అశోక్ రెడ్డి, కౌన్సిలర్లు తాళ్లూరి సాయి, అధికారులు పాల్గొన్నారు.

వాసవీ, వనితా క్లబ్‌లకు అవార్డు

ఉత్తమ అవార్డు అందుకుంటున్న వాసవి, వనితా క్లబ్ అధ్యక్షులు, సభ్యులు

నేరేడుచర్ల, సెప్టెంబర్ 30 : పట్టణ వాసవీ, వనితా క్లబ్‌లు పలు విభాగాల్లో అత్యుత్తమ సేవలందించి రీజియన్ స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్నట్లు క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, జోన్ చైర్మన్ వీరవల్లి శ్రీలత సోమవారం విలేకరులకు తెలిపారు. ఈనెల 29న మిర్యాలగూడలో జరిగిన వీరవల్లి రీకాస్ మహోత్సవ కార్యక్రమంలో రీజియన్‌లోని 8 క్లబ్‌ల ప్రతినిధులు పాల్గొనగా నేరేడుచర్ల వాసవి, వనితా క్లబ్‌లకు అవార్డు వచ్చిందన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధి రవ్వ గీత, అబ్జర్వర్ వెంపటి శబరినాథ్, వీఆర్ఓ రాయపూడి భవాని, ఆర్సీ వీరవెళ్లి పద్మావతి చేతుల మీదుగా ఆయా క్లబ్‌ల అధ్యక్షులు గెల్లి లక్ష్మీనరసింహారావు, గెల్లి ప్రసన్న, కార్యదర్శులు జూలరు అశోక్, చెరుకు కవిత, కోశాధికారులు తాళ్లూరి శ్రీనివాస్ అందుకున్నారు.

అంబేద్కర్ విగ్రహానికి దళిత బంధు లబ్ధిదారుల వినతి

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న దళితబంధు లబ్ధిదారులు

తుంగతుర్తి, సెప్టెంబర్ 28 : గత ప్రభుత్వం చేపట్టిన దళితబంధు పథకంలో మంజూరైన నిధులను విడుదల చేసి ప్రభుత్వం దళితులను ఆదుకోవాలని కోరుతూ లబ్ధిదారులు సోమవారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన లబ్ధిదారులందరికీ కేటాయించిన నిధులను వారి అకౌంట్‌లో జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మల్లెపాక రాములు, గుడిపాటి వీరయ్య, చింతకుంట్ల పరమేశ్, పాల్వాయి వెంకన్న, గడ్డం సోమేశ్, కొమ్ము వెంకన్న, జిలకర పరుశరాములు, వెంకటనర్సు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం : సీపీఎం

సమావేశంలో మాట్లాడుతున్న బుర్ర శ్రీనివాస్

తుంగతుర్తి, సెప్టెంబర్ 30 : ఓట్ల కోసం అమలు కాని హామీలిచ్చి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నదని సీపీఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన పార్టీ గ్రామశాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఏ ఒక్క వాగ్దానం అమలు చేయడం లేదని మండి పడ్డారు. రాష్ట్రంలో 40శాతం మాత్రమే రుణమాఫీ అమలైందని, మహిళలకు రూ.2500, రైతు భరోసా ఊసే లేదన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు గడ్డం ఎల్లయ్య, గుడిపాటి వెంకయ్య, మల్లెపాక రామచంద్రు, మల్లయ్య, సత్తయ్య, నాగరాజు, పిచ్చమ్మ, బుర్కమ్మ పాల్గొన్నారు.